


## దీపావళి కథల పోటీలో మూడవబహుమతి పొందినది

**తెలంగాణం** తెలుగు గడ్డ కాదనుకున్న రోజులు—ఉడికిన రక్తం వరదలై పారని నాడు—శిక్షకూ, భిక్షకూ దివాణం దైవం—

*　*　*　*

వచ్చేవి వానలు. ఎండు మొద్దు నొకటి వేసుకొస్తే కాలం దాటుతుందని ఊరు పొలి మేర్లలో చింతతోపు నెలికి పేళ్లేసుకుంటు న్నాడు సాతాయి.

పందె మలిగేట్లుంది.

చినరెడ్డి దొర షికారు బయలు దేరాడు. బందూకు భుజాన్ని పరచుకుంది. చింతతోపు కొచ్చేసరికి దొర మనసులో పురాణం స్ఫురించింది. ప్రొద్దుట పంతులు పురాణం చదివాడు. దశరథుడు శబ్దాన్ని గురిచేశాడు. బాణం వదిలాడు. బ్రాహ్మడు బారుకు విలిచాడు.

గుర్రం దిగొచ్చి పది గజాల్లో నిలబడి బందూకును బారు చేశాడు. చినరెడ్డి. ముఖ మటుచేసి కళ్లు బిగించి మీట నొక్కాడు. సాతాయి అరచిన అరపుకు సంతృప్తిగా కళ్లు విప్పి నవ్వి రికాబులో కాలేశాడు.

చెరువు పాలున పొలంలో గడ్డికోసి మోపు కట్టే కొత్వాలుకు గోలీమోత, మనిషి అరపు చెవిన పడ్డాయి. గుర్రపు డెక్కల చప్పుడు గట్టుంబడి దూసుకుపోయింది.

"ఇయ్యాల తోపున కట్టె ఏపిందెవర్రా?" అన్నాడు బిగ్గరగా.

"సాతాయి మావ పొద్దుటన పోయిండు" అన్నది కామలు, మోపు తొక్కిపెట్టి కడుతూ.

క్షణంసేపు నివ్వెరగా ఆగి, "పొండి. ఊరు పెద్దను మరోడ్ని చూసుకోవాలి" అన్నాడు.

రక్తం చిదిమి నట్లయింది అందరిలో.

*పుడమిని పడినతోడనే అమ్మా! అని ఎలుగెత్తి రోదిస్తున్నాడు మానవుడు. ఏమీ తెలియని దశలో సైతం తల్లిని గుర్తిస్తున్నాడు. కనుకనే నరరూప రాక్షసుడే అయినా బిడ్డ విలువుకు కరగని తల్లి పుడమిని లేదు.*

ఒక్క ఉరుకురికేరు.

ఎర్రని మడుగులో కర్రల ప్రక్క మోడులా సాతాయి పడి ఉన్నాడు.

"ఇగ పట్టండి" అన్నాడు కొత్వాలు.

ఊరు మధ్య రచ్చబండన చేర్చారు; చుట్టూ ఊరు కమ్ముకుంది.

ఎవ్వరూ పోయి సంగమ్మకు ఈ ఊసే చెప్పలేదు. దానిగోడు సైపలేమని తెలుసు.

"కామలూ! నువ్వు పోయి దాదిన్ని తోలుకురా" అన్నాడు కొత్వాలు.

భయం భయంగా అటు నడిచింది.

పొయ్యి అరుస్తుంటే—"ఇసేషం ఏందే దేవుడ—మొత్తుకుంటున్నవు?" అన్నది నవ్వుతూ సంగమ్మ.

తొట్టెలో పిల్లాడు పోరుపెట్టాడు. ఎవరు కాగుతున్నా నానిన కొర్రలు నీటన బోయక చిన్నాడి నెత్తుకొని వీధిన వచ్చింది.

మాట పేటున కామలు దిగ్గున నిలబడి పోయింది.

"ఏందే పోరీ! ఇయ్యాల అయ్యకు కూడొం

**హరిబాబు**

డవా? జొన్నలు దంచక ఆట కొత్తున్నట్టుంది!" అన్నది నవ్వుతూ.

ముఖాన్న నెత్తురులేక దరికి వచ్చి "రచ్చ బండకు నడు నత్తా!" అన్నది కామలు.

అచ్చెరువై, "ఏంది?" అన్నది.

భయం గుండెల్లో గుబులు కున్నది. "సా—" అని పిల్లాడిని తీసుకుంది కామలు.

రచ్చబండలో కట్టెమీద కప్పిన గుడ్డను చూడగానే గుర్తుపట్టి, మాటదప్పి, ఒరిగి పోయింది సంగమ్మ.

"మనిసితో పోతావా!" అన్నా రందరూ.

"అన్న పేణాలు మింగినోడు నా కెరుక. ఆడిని నే మింగుతా నాదినా" అన్నాడు కోపంగా, ఓదార్పుగా కొత్వాలు.

"పోరగాడిని సూసుకు దుక్కం దిగమింగి బతకాలే" అన్నది ముసలి ముత్తవ్వ.

"ఊరుంది. నువ్వు బతక్కపోవు" అన్నా రందరూ.

కామల ఒడిలో తలుంచుకొని కుళ్లి కుళ్లి ఏడిచింది సంగమ్మ.

*　*　*　*

ఊరు పెద్ద పోయాడు. మరోడు ఎలాసూ రావాలి. ఊరు చివార్ల చెరువు గట్టున మర్రి చెట్టు క్రింద ఆంజనేయుల గుడి. గుడిలో స్వామెదురుగా సాము కానించి కొత్వాలు జట్టు చేరింది.

"మేచయ్య మావ పెద్ద వయుసు. కానీ, ఆడే కానీ...." అన్నాడు కొత్వాలు.

"ఆడితో పెద్ద సావురా. ఆడు దొరతొత్తు" అన్నాడు కట్టయ్య.

"గడ్డి కరిసే ఎదవ. ఊరికేం తెల్తాడో! మనకేం తెల్తాడో!" అన్నాడు సాయిలు.

"ఊరిలో పెద్దోళ్ళు—ఆడేవయం, ఊళ్ళ పోరగాళ్ళు—అంటున్నరుగా. కానీ, అన్నీ ఆడ మీదే కుడిపి పెట్టుక పోవాలె. మన కద్దు కామలు. ఏమొచ్చినా కాకితో కబురు పేయమందరి" అన్నాడు కొత్వాలు.

కామల మనసు కరగదీసుకున్నాడు కొత్వాలు. ఇందరికీ తెలుసు. ఏం జరిగినా దానికి వూచి పెట్టుకున్నారు.

* * * *

ఎఱ్ఱ రుమాలు తలపైనుంచి తీసి దొర పాదాల దగ్గర పెట్టాడు సేవయ్య.

"నెత్తికి ఎఱ్ఱగుడ్డ ఎక్కిందే!" అన్నారు దొరలు.

"చిన్న బాబు పలవ."

"ఎట్లా!"

"ఊరి పెద్ద—దొరల బందూక్కి అడ్డు తగిలిండు."

"మొగోడు లేని దేముంటుంది?" అన్నారు, పోలీసుగా మీసాలు మెలేస్తూ.

"దానిపోళ్లం—చెప్పుకింద తేలు."

"మరి ఫికరేంది?"

"ఊరువ అదోసు బుందాయి."

"ముగతాడు పోయక పోయినావు?"

"అది దొరల పేత. పరిగ్గా నమయం చెబుతాము దొరా. సెలవు" అన్నాడు తలపాగ తీసుకొని.

* * * *

పెద్ద వర్షాలకు చెరువులు నిండాయి.

పొలం దున్నక పూర్వం దివాణానికి పజరానా అంపుకోవాలి. లేదా పొలం పని మొదలెట్ట రాదు. మొదలు తప్పితో గొడ్డూ గోదా దివాణం చేరుతవి.

కతుక కొత్తరత్నాలేవు. కావ్య లెక్కడిమండి తేను? ఊళ్ళు గగ్గోలు పడ్డాయి. ఊళ్ల పెద్దలు దివాణవు పాకూసున్నారు. పది ఊళ్ల పరువు కుఱ్ఱలు గుట్టల్లో కలిశారు.

* * * *

"మా ఊరి పెద్ద మొన్ననే గుండెల్లో గోలీ దూర్చుకున్నడు" అన్నాడు కొత్వాలు దిగులుగా.

"మా ఊరువ మగాళ్లే బిందెలెత్తుకుంటున్నరు. రేవుకాడ పినరెడ్డి కాపేస్తుండు." పెద్దగా ఒక ఊరు కుఱ్ఱడు పలికాడు.

"మా ఊరు పడుమ అత్తారింటికనే బయల్లెల్లి దివాణం పేరుకుందట—ఎట్టాన్!" అన్నాడు తలవంచుకు మరొక ఊరతడు.

"ఇక తాలుకోలేం. ఊరో, గుట్టలో మానుకుందాం..." అన్నా రందరూ.

"మనందరం పడితే పోదు. ఊరు మొత్తం పడాలె. ఇక్కడ పేరివోళ్లంతా ఎవక్కి తిరుగవోళ్లని తెలవాలి" అన్నాడు దృఢంగా కొత్వాలు.

"మరెంతకాలం?" అన్నారు.

"మేం ముందు గుట్ట లెక్కుతాం. తర్వాత ఊర్లో ఇతర జనం...ఇక పోదాం. ఈ ఇపయం లోపల్నే ఉంచాలె. వంటికి తాకనియ్యరాదు."

* * * *

కన్ను పొడుచుకున్నా చీకటి చిలవి రాత్రి.

మారు చప్పుడుకాగ బాగా క్రుచ్చుకు లేచి, "ఎవరది?" అన్నాడు కొత్వాలు.

"కాకి కబురు..." అన్నది చప్పుడు.

తలుపు తీసి, దీపం ఎగదోసి. వెలుగులో చూశాడు కామల్ని.

"పడిరేతిరి ంగొత్తు కొచ్చావ్?" అన్నాడు నవ్వు గిల ముఖంలో రాగా.

"పరవం పెరిగిందని—" అన్నది, తలుపు దగ్గర వేసి కంటి చివర్ల చూస్తూ.

"దివాణం ఏమంటుంది?"

"అదే చెబుదామని—" అని ఆగి, "పనిరి కయ్య ఎరికేనా?" అన్నది.

"ఆఁ—దేవిడి పల్లె."

"ఆపాని కొడుక్కి ఆరేళ్లు. బురదలో కూరకపోయిండు" అన్నది విచారంగా.

"అల్లా ఊరి పెరు పనలే ఊరి."

"ఊరిలో కాదు. బురదలో పచ్చిండు."

"ఎట్లా....?" ఆశ్చర్యం అంచులంటాయి.

"గుఱ్ఱం తొక్కింది. పనుపుల్ని కలేయ బోతుంటే పిన్నరెడ్డి గుఱ్ఱం పంగదొక్కింది" అన్నది.

కొత్వాలు ముఖం దీపవు ఎరుపులోకి మారింది.

మొన తీసుకొని మళ్లీ అన్నది— "ఊరంతా దివాణంలో దుమ్ముతేరబోయారు. ప్చ్! వాళ్ల బందూకులు కావరాగనే, ఎల్లివోళ్లంతా ఎవక్కు తిరిగినారు. బిడ్డ తండ్రొక్కడే గురికి నిలిచిండు, పాపం!"

మనసుకు మండే కొరివి అంటించినట్లు ఉలిక్కిపడ్డాడు కొత్వాలు.

"ఏంచేయాలికామలా?" నిర్వేదం గొంతులో కనబడ్డది.

మెల్లగా వచ్చి మంచంమీద కూర్చొని— "గుండెలుండేవోల్లు గుట్టల గుబుర్లో దాక్కోండి" అన్నది.

"అదేంది?" కామల వంక తీక్ష్ణంగా చూశాడు.

"గంతే.ఇప్పుడు దివాణం ఊర్లమీద పడ్డది. దొరికినోళ్లను పట్టుకపోద్ది. అసలు పట్నంలో నవాబు దొరపైన ఎదురు తిరుగుతుండ్రంట. అల్లల్లో జమచేసి కాల్చి పంపుతారు మిమ్మల్ని."

"గుట్టలెంట పోతే—"

"ఊళ్లు పోలోమంటవి. ఊరు పెద్దరి తప్పంటది దివాణం. ఇడిపోయిన వోళ్ల ఒకటవుతరు. అల్లతో మీరూ కలిసి దివాణంలో దుమ్ములు మాడండి."

కొత్వాలు కండ్లలో వెలుగు వెలిగింది.

"అయితే కొందరం గుట్టలెంట పోతాం" అన్నాడు లేస్తూ.

"ఒకటి. మీవోళ్ల ఇల్లు తలుపుకొట్టి బయల్లెల్లి రమ్మను. ఇంటికాడ దివాణం మనుసులొచ్చినరు పిలుస్తున్నరని చెప్పాలె."

"మరి లొల్లిగట్టా...?" అని ఆగాడు.

"లొల్లి కాకుండ చూసుకోవాలె."

"మరీ రేతిరే పోతాం."

"ఆ—పొద్దుపొడ్లా పూరు బొబ్బలెత్తుతది.

అనన్య ప్రచారంగల
తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక

# తరచుగా మూత్ర విసర్జన

చక్కెరతోగాని, చక్కెర లేకుండాగాని తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన చిహ్నం. అది శరీర తత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజు రోజుకు రోగిని మృత్యు సమీపానికి తీసుకువస్తుంటుంది. ఆరంభంలో శారీరకంగా కానీ, మానసికంగాకాని శ్రమపడడానికి అయిష్టత, నడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడలవద్ద తిమ్మిరి, సర్వసాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనబడుతూవుంటవి. ఈ లక్షణాలు గోచరించటంతోనే తగిన చికిత్స చేయకపోతే, వుత్తరోత్తరా అమితదాహం, ఆకలి, నోరు, గొంతు ఎండుకపోవుట, దురద, కాళ్లలో పంకటం, బరువు తగ్గటం, శరీరమంతా పోట్లు, కీళ్లవాతం, కళ్లపొర, టి. బి, కురుపులు, రాచపుండు, తదితర తీవ్రవ్యాధులకు గురికావలసి వస్తుంది. "సిమ్ వారం" బిళ్లలు వాడి వేలాది మంది శమనంపొంది మృత్యువాతపడకుండా తప్పించుకున్నారు. "సిమ్ వారం" బిళ్లలు ప్రాచీన యూనాని వైద్యసిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా అరుదైన మూలికలతోను, నవ్యౌషధ సారములతోను, స్వాభావికమైన క్షారములతోను తయారుచేయబడ్డవి. ఈ చికిత్సమొదలుపెట్టిన రెండవ, లేదా మూడవ రోజుమంచే అమితదాహం మూత్రంలో చక్కెర తగ్గి, తరుచుగా మూత్రవిసర్జన చేయుటం నిలిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు పూర్తిగా స్వస్థత చేకూరినట్లు నిపించును. "సిమ్ వారం" ఖర్చు తక్కువ. నిరపాయమయినది. తీసుకోవడం సులభం. ప్రత్యేక కతినపథ్యాలుకాని, ఉపవాసాలు చేయవలసిన అవసరంకాని వుండవు. రోగులు పుష్టికోసంబలప్రవర్ధకమైనవివిధపదార్థములను భుజించవచ్చును. కోరినవారికి పూర్తివివరాలుకల సాహిత్యం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు 8.75 న.పై. ప్యాకింగ్, పోష్టేజి వుచితం.

(Selling Agents):
Barrys Commercial Corporation (WBA)
27/A Dhurumtollah Street,
Calcutta-12.

ఆ సంగతి నే మాత్తా...''

"ఇగ—లే." ఉత్సాహం ఉరకలేసింది.

"మరి మీకు కూడో!" నిర్లిప్తంగా అన్నది.

ఆగి కాసుల వంక చూసి, "ఇదీ నువ్వే సెప్పు" అన్నాడు.

"కోతిసామి గుడి ఎనుక రేతుర్లు రొట్టెలు దొరుకతవి" అన్నది లేచి నిలబడి కొత్వాలు వంక చూస్తూ.

కాసులును కృతజ్ఞతతో చూస్తూ గుండె కద్దుకున్నాడు కొత్వాలు. బలమైన భుజాలకు మెత్తని చెక్కిళ్లద్దింది.

పెద్ద గోలతో ఊరు తెల్లారింది.

తండ్రిని లేపి, "దివాణపోళ్ల రాత్రి ఊర్లో పడ్డరంట" అన్నది కాసులు.

తన కెరుక లేకుండా దొర ఇలా చేశా డేమిటని కంగారుపడ్డాడు మేచయ్య.

తలకు రుమాలు చుట్టి వీధిన బోతున్న తండ్రిని పిలిచి "మొగం తొలిచి ఇంత కతక రాదూ?" అన్నది.

"సెరువు గట్టునే పుల్ల నమిలి పోతానే" అన్నాడు కంగారుగా పోతూ.

చెరువు గట్టున ముఖం కడిగి తుండుతో తుడుచుకొని చూశాడు. ఎదురుగా ముత్తవ్వ ఉంది.

"ఏంరా! ఊరు దొరవు నువు. నాల్గు చేరుల నిప్పెట్టరాదూ ? అంటర్నిదివాణం తోలితివో!" అన్నది. దాన్ని తప్పించుకు చరచర నడిచాడు.

దివాణంలో దొరలేచే వే ళయింది. బయట కాపుగా నిలబడ్డాడు మేచయ్య. బయటకు రాగానే విసుగు విసురువ వచ్చింది దొరవారికి.

చిటరించుకొని—"ఏం పొద్దుటే పడ్డావ్?" అన్నారు.

"బానిపోళ్లం—దొరలు రేతిరి తొందరపడ్డారు." నసిగాడు మేచయ్య.

"తొందరేంటిరా? తిరిగి ఏదన్నా తెచ్చావా?"

"దివాణం మనుసులు ఊర్లో కొందర్నితోలుకు పోయినరు దొరా." నీళ్లు నమిలాడు.

"ఆఁ—మాకు విషయం కూడ చేరలేదు." సాలోచనగా అన్నారు దొరవారు.

గతుక్కుమన్నాడు మేచయ్య.

"అదే దొర— ఊర్లో పోరగాళ్లు కనబడక పోయిరి. దివాణపోళ్లు తోలుకపోయినారని జనం అంటున్నరు."

"వాళ్లకు ప్రాపు ఎవ్వరు మీ ఊరిలో!"

మేచయ్య కుత్తుక పట్టుకున్నది. ఎవరికి ఎవరండ? బిత్తరగా దొరను చూసి, "సాతాయి వచ్చినాట్నుండి ఇలాగే ఉంది. సంగమ్మే ఎగ దోత్తుందో దొర!" అన్నాడు బిక్కు బిక్కున.

"సరే! పో. మేం జూస్తాం" అన్నారు దొరవారు.

అలానే నిలిచి "బానిసోళ్లం. ఊరున అప్పుడే సడకండి దొరా. నిప్పు రాజుకుంటున్నది. ఇది మరుపునపడనీయి దొరా" అవిప్రాతేయపడినట్లు పలికిన మేచయ్యను దొరవారి సన్నగొని బయటకు పంపారు గులాములు.

*    *    *    *

సందె చీకట్లకు చందురుడు చిన్న దీప మయ్యాడు. సన్నని వెన్నెల వెలుగులో సంగమ్మ బట్టలుతక చెరువున చేరింది. పసివాడిని చాకి బండపై కూర్చుండ నిచ్చి, నీటదిగి, మరచి, మనసు మరుడున్న దినాలవైపు మరల్చుకుంది.

కొద్దో గొప్పో సేపటికి పిల్లాడి పెద్ద కల కలానికి వెనుతిరిగి నిర్ఘాంతపోయింది. దయ్యమంత విగ్రహంపై నల్లని విగ్రహం. బందూకు కొనపుచ్చుకు విలాసంగా చూస్తున్న చూపు చీలుస్తున్నట్లున్నది. భయానికి జారి నీటను పడ్డాడు, పాపడు. విలవిలలాడుతూ తల్లిని కూక పెట్టాడు.

సంగమ్మ పోరడి వైపు దూకింది. బందూకు మడమ అడ్డువచ్చి, వీపున పొడిచి ఒడ్డున పడ వేసింది. పసివాడు పదిగుక్కల నీరు త్రాగి అడుగుకు దిగాడు. వినోద మనుభవించి గుర్రం, ఆకారం చెరువు దాటిపోయాయి.

తెలివి తేటపడగా, తల్లడిల్లుతూ, నీటను తచ్చాడింది. చాకిబండ చాటున గొడ్డపోరవ చిక్కుకొని ఉన్నాడు. దుఃఖం కరుడు కట్టగా, పసికందును గుండెకు చేర్చుక, ఊరుదారిన నడిచింది.

ఎదురుగా చిన్ననడకన వచ్చే దెవ్వరా అని, ఎవరని కేక వేసింది, కాసులు భయం పురిగొనగా. దరికి వచ్చి, సంగమ్మత్తను చూసి, నివ్వెర పడింది. ఇదేందని పిల్లాడిని ముట్టి ఉలిక్కి పడి నెత్తిన రొట్టెల తట్టను దింపి, "అత్తా, ఇదేందే?" అన్నది ఏడుపు నాపుకోలేక.

"గుర్రం—దానిపైన సివరెడ్డి" అనిమాత్రం అన్నది సంగమ్మ.

అర్థమయి, తట్ట నక్కడ వదిలి, గుడి కాడకు పరుగులెట్టింది కాసులు.

సంగమ్మ అటే రచ్చ చావడి చేరి ఎలుగెత్తి ఏడిచింది. ఊరు చేరింది. గుట్టల వెంటపడ్డ పడుచు పోరలు చేరారు. రక్తం ఉడుకు లెత్తి కట్టలు తెంచుకుంది.

"ఒదినా! ఇక ఆగం. పది ఊర్లు కదిలేసు కొస్తము. తెల్లారితే దేవిడి మన్ను" అని లేచాడు కొత్వాలు.

*    *    *    *

మేచయ్య రోదనకు తెప్పరిల్లింది దివాణం. కన్ను విచ్చుక చూసింది.

"బానిసోళ్లు తిరగబడ్డారు. దివాణం దుమ్ము మాత్తరంట!" అన్నాడు భయంగా మేచయ్య.

కళ్లు చిటకరించి దొరలు చూశారు.

"ఊర్నూర్లు కదిలొస్తుండని, సిన్నదొర ఎలుగు సూడరాదని" అన్నాడు మేచయ్య.

చినరెడ్డి మాటపడరు. బందూకు ఎత్తి


నెలకు రు. 200 సంపాదించండి

ఎలెక్ట్రిక్ అండ్ రేడియో గైడ్

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, రేడియో మెకానిజం, హౌం వైరింగ్ గురించిన పూర్తి కోర్సు ఇంటివద్ద నేర్చుకొనండి. రు. 50/—లకు ఇంటివద్ద ట్రాన్సిస్టర్ రేడియో తయారుచేయడం కూడ నేర్చుకొన వచ్చును. 987 చిత్రములు. ధర రు. 10/— వి. పి. పి. చార్జీలు రు. 2/—.

మీ ఆర్డర్లకు ఇంగ్లీషులో వ్రాయండి.

KUBER & CO. (A. 10)
P. O. Box No. 1268—Delhi-6.



మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:- ...... రూ 3-50.
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు........ రూ 3-50.
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు........ రూ. 3-50.
*అమ్మక రహస్యాలు:-* వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు. రూ. 6-00
*ఉద్యోగదర్శిని:-* మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు. రూ 5-00
*ఆత్మజ్ఞానము:-* శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ 2-50
పోష్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీయింటికి పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు. ఆంధ్ర



మంచి రహస్యం

గ్లోరియా ద్రవాన్ని, మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును. ముఖంలో ముదిరూపును పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును ఎండకువచ్చే నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును. వెల రూ 1-75. అన్ని షాపుల్లో దొరుకును.

JANITA PRODUCTS, ELURU. A.P.



మూత్రాశయపు మంట

స్త్రీపురుషులకు హానికరము

35 సం. పై బడిన స్త్రీ పురుషులు మూత్రాశయపు వ్యాధులతో నిర్వీర్యులై దౌర్బల్యముతోనుందురు. వెన్నుపోటు, కీళ్ళనొప్పులు, బాధతో కూడిన మూత్రవిసర్జన, రాత్రి లేక పగలు తరచుగా మూత్రము విడచుట. కాళ్ళ నొప్పులు, నిద్రలేకుండుట, బలహీనత మొదలగు లక్షణములకు మూత్రాశయపు వ్యాధులే కారణముకావచ్చును చలి, జ్వరము గూడా తరచుగా ఆపాదించవచ్చును. 30 సం నుంచి యీ మూత్రాశయపు వ్యాధులకు వేలకొలది రోగులు సిస్టెక్స్ (CYSTEX)ను వాడుచున్నారు. నేడే సిస్టెక్స్ (CYSTEX)ను మీ కెమిస్టు వద్ద కొనండి ఇది శీఘ్రముగా గుణమునిచ్చును. తప్పక తృప్తినివ్వగలదు. పూర్తిగా స్వస్థత చేకూరనిచో వైద్యుని సంప్రదించండి.

పట్టారు.

"ఇగ అవి ఆగవు సినదొరా. ఊరొదిలి పట్నం సేరి బతుకు. లేదా అన్నేయంగా భూమిన కలుస్తవు." దీనంగా భక్తిని చూపాడు మేచయ్య.

బందూకు మీట వదులయింది. కుప్పగా కూలాడు మేచయ్య.

పెద్ద దొరవారు అటుతిరిగి, "బండి కట్టుకు ఊరుదాటండి. పట్నం చేరి, పది కాలాలు మన్నండి" అన్నారు.

చిన్నరెడ్డి కండ్లల్లో కొలుములు రేగాయి.

'లాభంలేదు. ఇది హితవు' అన్నట్లు చూశారు పెద్ద దొరవారు.

*　　*　　*　　*

గోలీ పేలిన శబ్దం కన్న ముందుగ దివాణం సంగతి తెలిపింది.

"ఎట్టా పోతాడు పట్నం. ఇందరిని తిన్న మెకం ఊరుదాటుతదా?" అని సంగమ్మ సివంగిలా లేచింది.

ఆమెలో పది అగ్నిపర్వతాలు పొంగుతున్నవి. గొడ్డలి పుచ్చుక అడ్డదారిన పడ్డది.

•　　•　　•

బండి ఆగింది.

చినరెడ్డి పొరటును అదలించారు.

"రస్తా కడ్డుగ పెద్దచెట్టు పడి ఉంది దొరా" అన్నాడు గులాము భయంగా.

"దాటించు." నిర్లక్ష్యంగాఅన్నారు చినదొర.

"దొరలు దిగితే గుర్రాలు ముందుకు దాటుతవి, బండి ఎత్తాలి. ఇరుసు ఇరక్కపోతే పట్నం సేరుతాం" అన్నాడు గులాము.

చినరెడ్డి దిగారు.

ముద్దగట్టిన చీకటి.

భయమెరుగని గుండెల్లో గుబులు దూరింది.

ఏదో వికృతంగా అరచింది. గుర్రాలు బెదరి దౌడుచ్చుకున్నాయి. వారి వెనుక బండివాడు ఉరికాడు.

నల్ల నాకృతి చెట్టుచాటున కదిలింది. గుండె జల్లన, చినరెడ్డి చేతిన బందూకు వణికింది. ఎలాగో పైకి ఎత్తి గోలీ వదిలాడు. దూసుకు పోయినా అది అలాగే నడిచి వస్తున్నది. చేతిన బందూకు కిందబడింది. పరుగెత్తరాక, కాళ్ళు గుదివడివట్లాయి, కూర్చుండిపోయాడు.

దరికి వచ్చి గొడ్డలిని ఎత్తి నెత్తిన పెట్టింది.

"అమ్మా!" అని కేక వేశాడు చినరెడ్డి.

బండి దీపపు వెలుగులో మనిషి మసగగా అగపడింది.

చెయ్యెత్తి జోడించి "అమ్మా!" అన్నాడు.

ఉలిక్కిపడింది సంగమ్మ. నీటన దిగబడుతున్న కేకలా ఉందనిపించింది.

క్రింద కూర్చుండి పగిలిన తలను ఒడిన చేర్చుకొని, "నువ్వు అమ్మా అన్నవు సినరెడ్డి! నా ఒడిలోనే సావు. నువ్వు గోలీ నా పొట్టన ఒదలక అమ్మా అనుంటే నిన్ను సంపకపోదును నీ యమ్మ ఒడిలో పేణాలు వదిలినట్టు పేణాలు వదులు" అంటూ రక్తపు మడుగులో ప్రక్క కొరిగింది.

★

